పరామర్శ

మూసాపేట: బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్ తండ్రి ఇటీవల మృతి చెందారు. ఎంపీ ఈటల రాజేందర్ ఆదివారం రాత్రి భవానీనగర్‌లోని శ్రీనివాస్ నివాసానికి వెళ్లి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం అంబటి శ్రీనివాస్, ఆయన తల్లి లక్ష్మమ్మతో మాట్లాడి ధైర్యంగా ఉండాలని సూచించారు.

పాఠశాల విద్యార్థులకు బూట్ల పంపిణీ



బూట్లు అందజేసిన మాధవరం కాంతారావు తదితరులు

కూకట్‌పల్లి: కూకట్‌పల్లి స్వచ్ఛ భారత్ కన్వీనర్ సర్వ పవన్ ఆధ్వర్యంలో సోమవారం విద్యార్థులకు షూస్ పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాధవరం కాంతారావు, నరేన్, తోట రమేష్ హాజరయ్యారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రవీంద్ర, విఠల్, వినోద్, అంజిరెడ్డి, రేవతి, నాగలక్ష్మి, స్వర్ణ, ప్రేమ్, సూరిబాబు, సాయిగణేష్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఎగ్జామినేషన్ బ్రాంచ్‌పై విచారణ జరపాలి

బాలానగర్: జేఎన్‌టీయూహెచ్‌లో ఎగ్జామినేషన్ బ్రాంచ్‌పై వస్తున్న ఆరోపణలపై పూర్తిస్థాయి విచారణ జరపాలని స్టూడెంట్ ప్రొటెక్షన్ ఫోరం నాయకులు కోరారు. సోమవారం ఉపకులపతికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో రాహుల్ నాయక్, బూర్ల సాయి, తనూజ్‌కుమార్, పిల్లి సిద్ధార్థ, సాగర్ నాయక్, దుర్గా ప్రసాద్, ఆనంద్, జయరాం, సంతోష్, నితిన్ కుమార్, సంగెం సిరి, జవ్వాజి దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

శ్లాబ్ పనులు ప్రారంభించిన కార్పొరేటర్



బోయిన్‌పల్లి: బోల్డ్ బోయినపల్లి ముస్లిం బస్తీలో 'మార్కజ్ అహ్లే సన్నత్ బర్కత్ రజా' బిల్డింగ్ శ్లాబ్ పనులను సోమవారం కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ ప్రారంభించారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ఇర్ఫాన్, ముద్దం మహేష్‌యాదవ్, నాసిర్ ఖాన్, సయ్యద్ సలీం, సయ్యద్ వసీం, జమీర్, రాజా, ఖాన్ అమీర్ రజా, ఇబ్బు బాయ్, బుర్రి, యాదగిరి పాల్గొన్నారు.

వైభవంగా విగ్రహ ప్రతిష్ఠ



మూసాపేట: మూసాపేటలో కాశీ విశ్వనాథుని దేవాలయం విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో మాజీ కార్పొరేటర్ శ్రావణ్‌కుమార్ పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం దేవాలయం కమిటీ సభ్యులు ఆయనను సన్మానించారు. కార్యక్రమంలో తుకారాం, నర్సింహ, నరేష్, కృష్ణ, అర్జున్, అక్బర్, నరేష్, ప్రవీణ్, స్వరూప, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

జడ్పీహెచ్‌ఎస్‌ను పరిశీలించిన విద్యా కమిషన్ చైర్మన్



కుత్బుల్లాపూర్: తెలంగాణ విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి సోమవారం కొంపల్లి జడ్పీహెచ్‌ఎస్ పాఠశాలను పరిశీలించారు. ఆయనతో పాటు విద్యా కమిషన్ సభ్యురాలు కందాడి జ్యోత్స్నారెడ్డి, పాఠశాల మేనేజ్‌మెంట్ కమిటీతో సమావేశమయ్యారు. విద్యార్థుల తల్లిదండ్రులు, స్థానిక ప్రజలతో పాఠశాల అభివృద్ధిపై చర్చించారు. అనంతరం పాఠశాల వంటగది, మూత్రశాలలను, ఇతర మౌలిక వసతులను పరిశీంచారు. విద్యార్థుల అభిప్రాయాలు సేకరించారు. పాఠశాలలో నాణ్యమైన విద్యతో పాటు విద్యార్థులు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించేందుకు కృషి చేస్తున్నామని ఆయన తెలిపారు.



మూసాపేటలో రోడ్డుపై నిలిచి వర్షపు నీరు



వర్షపునీటిలో రావటానికి ఇబ్బంది పడుతున్న విద్యార్థులను తీసుకువస్తున్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్



నాలాలో చెత్తా చెదారం తొలగింపును పరిశీలిస్తున్న కార్పొరేటర్ మహేందర్

భారీ వర్షం.. రోడ్లు జలమయం



సర్దార్ నగర్‌లో ఇళ్ల మధ్యన చెరువును తలపిస్తున్న రోడ్డు



అక్షయ ఎన్‌క్లేవ్ పారిశ్రామికవాడలో వర్షంలో మునిగిన పలు రోడ్లు



మోతీనగర్ ప్రధాన రోడ్డు సమీపంలో ..

- స్తంభించిన రాకపోకలు
- చిన్నపాటి కుంటలను తలపించిన రోడ్లు

కూకట్‌పల్లి/మోతీనగర్/మూసాపేట/ ఆల్విన్‌కాలనీ/: కూకట్‌పల్లి నియోజకవర్గంలో సోమవారం మధ్యాహ్నం భారీ వర్షం కురిసింది. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. రాకపోకలు స్తంభించాయి. రోడ్లపై వర్షపు నీరు నిలిచింది. చిన్నపాటి చెరువులను తలపించాయి. రోడ్లపై మోకాలలోతు వర్షపు నీరు నిలిచింది. సాయంత్రం కావడంతో పాఠశాలలకు వెళ్లిన విద్యార్థులు, కార్యాలయాలకు వెళ్లిన ఉద్యోగస్తులు ఇంటికి వచ్చేందుకు ఇబ్బందులు పడ్డారు. మూసాపేటలో సాయంత్రానికి కురిసిన వర్షానికి రోడ్డుపై పారుతున్న నీళ్లకు మ్యాన్‌హోల్ ఉందని తెలియక ఓ ఆటో ముందరి టైర్ కూరుకుపోయింది. స్థానికులు బయటకు తీసి, మ్యాన్‌హోల్ మూతను ఏర్పాటు చేశారు.



ప్రభాకర్‌రెడ్డి నగర్‌కు వెళ్లే దారిలో ..



కూకట్‌పల్లి డివిజన్ పాపిరెడ్డినగర్‌లో వర్షపు నీటిలో మునిగిన ద్విచక్ర వాహనాలు



హస్మత్‌పేట్ బోయిన్‌చెరువు కట్ట వర్షం నీటితో చెరువులా మారిన రహదారి



ప్రగతినగర్‌లో మ్యాన్‌హోల్‌లో దిగబడిన ఆటో



ఆల్విన్‌కాలనీ ఫేజ్ 2లో ఇంటిలోకి చేరిన వర్షపు నీరు



సమతానగర్ కాలనీలో ఇళ్లల్లోకి చేరిన వర్షపు నీరు

గణేష్ మండపం వద్ద జెండా ఆవిష్కరణ

కేపీహెచ్‌బీకాలనీ: కేపీహెచ్‌బీ కాలనీ, 3వ ఫేజ్ రమ్యాగ్రౌండ్‌లో గణేష్ మండపం వద్ద ఓం కాషాయ జెండాను సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శివశక్తి కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షులు కట్టా నరసింగరావు మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం గణేష్ నవరాత్రి ఉత్సవాలను రమ్యా గ్రౌండ్ ప్రాంగణంలో దాతల సహకారాలతో ఘనంగా నిర్వహించుకుంటున్నట్లు తెలిపారు. నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఉదయం 7, సాయంత్రం 7 గంటలకు మావుటూరు షణ్ముఖ శర్మచే పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. సెప్టెంబర్ 5న అన్నదానం, అదే రోజు లడ్డు వేలంపాట, 6వ తేదిన నిమజ్జన కార్యక్రమం ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో వాసిరెడ్డి



లక్ష్మీ నారాయణ, జీఎస్ నారాయణరావు, అయినంపూడి శివ సత్యనారాయణ, షేక్‌సత్తార్, వెంకట సుబ్రహ్మణ్యేశ్వరరావు, బండారుపల్లి శ్రీనివాసరావు, గోనెల దొరబాబు, మురళి, కొర్రపాటి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

సారెడ్డి శివారెడ్డికి డాక్టరేట్



సారెడ్డి శివారెడ్డి

బాలానగర్: నల్లగొండ జిల్లా మిర్యాలగూడ మండలం అన్నారం గ్రామ నివాసి జేఎన్‌టీయూహెచ్‌లో కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా సీఎస్ఈ విభాగంలో విధులు నిర్వహిస్తున్నాడు. ఉస్మానియా యూనివర్సిటీలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ కోర్సులో పీహెచ్‌డీ థీసెస్ సమర్పించారు. 'సాఫ్ట్‌వర్ రిలియబిలిటీ ఎన్‌హేన్స్‌మెంట్ త్రూ డిఫెక్ట్ ప్రిడెక్షన్ యూజింగ్ మెషిన్ లెర్నింగ్ టెక్నిక్స్' అనే అంశంపై డాక్టర్ సురేష్ పబ్బోజు పర్యవేక్షణలో పీహెచ్‌డీ పూర్తి చేశారు. 19న జరిగే 84వ స్నాతకోత్సవంలో రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా పీహెచ్‌డీ పట్టా తీసుకోనున్నారు. శివారెడ్డికి డాక్టరేట్ రావటంపై జేఎన్‌టీయూహెచ్ వీసీ ప్రొ. టి. కిషన్ కుమార్ రెడ్డి, ఇతర ఉన్నతాధికారులు, డిపార్టుమెంట్ ఉద్యోగులు అభినందనలు తెలిపారు.

సీసీ రోడ్డు పనుల పరిశీలన



సీసీ రోడ్డును పరిశీలిస్తున్న కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్

ఆల్విన్‌కాలనీ: ఆల్విన్‌కాలనీ డివిజన్ పరిధిలోని మొగులమ్మ కాలనీలో 36 లక్షల నిధులతో నిర్మించిన సీసీ రోడ్డు పనులను కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ సోమవారం పరిశీలించారు. కాలనీలో పర్యటించి కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి, ప్రభుత్వ పనితీరు గురించి ప్రజల అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం పనితీరుతో ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. మహిళలకు ఉచిత బస్, ఉచిత కరెంట్, గ్యాస్, సన్నబియ్యం వంటి పథకాలతో ప్రజలు సానుకూలంగా ఉన్నట్లు తెలిపారు. కార్యక్రమంలో శివరాజ్‌గౌడ్, సిహెచ్. భాస్కర్, జాన్, శ్యాముల్, మహేష్, బషీర్, విక్రమ్, అయుబ్, నరేష్, రఫీ, పాషామియా, కాలనీ వాసులు పాల్గొన్నారు.

‘ప్రజావాణి’కి ఫిర్యాదుల వెల్లువ



- ప్రజలకు నమ్మకాన్ని పెంచాలి
- కలెక్టర్ మనుచౌదరి

సాక్షి, మేడ్చల్ జిల్లా: కలెక్టరేట్ ప్రజావాణిలో సమస్యలపై ఫిర్యాదు చేస్తే .. పరిష్కారం కాగలవన్న గంపెడాశతో మేడ్చల్–మల్కాజిగిరి జిల్లాలోని వివిధ పురపాలక సంఘాల్లోని కాలనీలు, బస్తీలు,మారుమూల ప్రాంతాల నుంచి ప్రజలు తరలివస్తున్నారు. సోమవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన ప్రజావాణిలో ప్రజలు 91 ఫిర్యాదులను జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మనుచౌదరికి అందజేశారు. గతంలో పరిష్కారం కాని సమస్యలు కలెక్టర్ పరిష్కరించగలరన్న ధీమాతో వినతులను రాత పూర్వకంగా అందించారు.

పురపాలక సంఘాల నుంచే అధికం

మేడ్చల్–మల్కాజిగిరి జిల్లాలో 16 పురపాలక సంఘాలు, జీహెచ్ఎంసీ పరిధిలోని 10 మున్సిపల్ సర్కిళ్ల పరిధి నుంచి ప్రజావాణికి 17 ఫిర్యాదులు, కలెక్టరేట్ రెవెన్యూ విభాగంలోని వివిధ సెక్షన్లలో ఎదురయ్యే సమస్యలపై 19 వరకు ఫిర్యాదులు అందాయి. సంక్షేమ శాఖలకు సంబంధించి 6, జిల్లా గృహనిర్మాణ శాఖకు 10, కాప్రా మున్సిపల్ సర్కిల్ నుంచి 8 ఫిర్యాదులకు సంబంధించిన దరఖాస్తులు జిల్లా కలెక్టర్‌కు వచ్చాయి. నాగారం మున్సిపాలిటీ నుంచి 6 ఫిర్యాదులు వచ్చాయి. జవహర్‌నగర్, పీర్జాదిగూడ కార్పొరేషన్లతో సహా మేడ్చల్, కొంపెల్లి మున్సిపాలిటీల పరిధిలో కొనసాగుతున్న అక్రమ కట్టడాలు, అవినీతి, అక్రమాలు, భూకబ్జాలపై కూడా ఫిర్యాదులు వచ్చాయి. మల్కాజిగిరి, కీసర ఆర్డీఓ పరిధికి సంబంధించి 8 ఫిర్యాదులు వచ్చాయి. పింఛన్లు, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డుల కోసం ప్రజావాణిలో దరఖాస్తు చేసుకున్నారు. ప్రభుత్వ, అసైన్డ్ భూముల పరిరక్షణపై కూడా వినతులు అందాయి.

ప్రజలకు నమ్మకాన్ని పెంచాలి

– జిల్లా కలెక్టర్ మనుచౌదరి

ప్రజలు అందజేసే ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించటం ద్వారా ప్రజావాణిపై ప్రజల్లో విశ్వాసం పెంచాలని జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మనుచౌదరి తెలిపారు. జిల్లాలోని సుదూర ప్రాంతాల నుంచి ఎంతో వ్యయ, ప్రయాసలకోర్చి సమస్యలు పరిష్కారం కాగలవన్న నమ్మకంతో ప్రజలు మన వద్దకు వస్తున్నారన్న విషయాన్ని మరిచిపోవద్దని ఆయన సూచించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. తిరస్కరించే దరఖాస్తుల సమాచారాన్ని సంబంధిత కారణాలతో వారికి తెలుపాల్సిన బాధ్యత ఉందన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు రాధికాగుప్తా, విజయేందర్‌రెడ్డి, డీఆర్‌ఓ హరిప్రియ, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

తప్పిపోయిన బాలుడిని అప్పగింత



మూసాపేట: తప్పిపోయిన బాలుడిని తల్లి చెంతకు చేర్చారు కూకట్‌పల్లి పోలీసులు. పోలీసుల వివరాల ప్రకారం.. కూకట్‌పల్లి వై జంక్షన్ వద్ద సోమవారం ఉదయం 10 గంటలకు ఓ బాలుడు పెట్రోలింగ్ పోలీసులకు కనిపించాడు. స్టేషన్‌కు తీసుకువచ్చి అభియాన్స్(6) స్టేషన్‌లో ఉన్నాడని, బాలుడి ఫొటోలు గ్రూప్‌లో షేర్ చేశారు. అది వైరల్‌కావడంతో ఆ బాలుడి తల్లి స్టేషన్‌కు వచ్చింది. కుమారుడిని వారికి అప్పగించారు.

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం

నిజాంపేట్: ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన ధ్యేయమని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్‌రెడ్డి అన్నారు. సోమవారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 31, 33 డివిజన్లలో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీసీ రోడ్డు నిర్మాణ పనులు నాణ్యతతో చేపట్టి, త్వరితగతిన పనులు పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో ఎన్ఎంసీ జనరల్ సెక్రటరీ కొలన్ జీవన్‌రెడ్డి, లక్ష్మణ్, పి.ప్రభాకర్‌రెడ్డి, బాలకృష్ణ, పితాని శ్రీనివాసరావు, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

నిరాశ్రయుల గుర్తింపు



బాలానగర్: సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో పెరుగుతున్న నిరాశ్రయుల మరణాలు, వాటి ప్రభావంతో తలెత్తుతున్న శాంతిభద్రతల సమస్యలను పరిష్కరించేందుకు బాలానగర్ పోలీసులు సోమవారం ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించారు. బాలానగర్ సీఐ నర్సింహరాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నిరాశ్రయుల వివరాల సేకరణ, వారి పునరావాసం కోసం ఒక సమగ్ర కార్యాచరణ ప్రణాళికను రూపొందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వీధుల్లో నివసించేవారు, మానసిక దివ్యాంగులు, చెత్త ఏరుకునే వారు, తాగుబోతులను గుర్తించి వారి వివరాలు సేకరించారు. వారికి ఆశ్రయం కల్పించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని తెలిపారు. బాలానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ప్రార్థనా స్థలాలు, మతపరమైన ప్రదేశాలను గుర్తించి వాటికి జియో ట్యాగింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయనున్నట్లు సీఐ తెలిపారు.

మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట

పీఏసీ చైర్మన్ అరెకపూడి గాంధీ



సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న పీఏసీ చైర్మన్ గాంధీ, కార్పొరేటర్ రోజాదేవి

ఆల్విన్‌కాలనీ: మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తున్నామని పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. వివేకానందనగర్ డివిజన్ పరిధిలోని వివేకానందనగర్ కాలనీ, ఆల్విన్‌కాలనీ ఫేజ్ 1, హెచ్‌పీ పెట్రోల్‌బంక్ నుంచి పైపులైన్ రోడ్డు కల్వర్టు వరకు, ఏఎస్ రాజు నగర్ కాలనీలో రూ.1.49 కోట్ల అంచనా వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు, బీటీ రోడ్ల నిర్మాణ పనులకు, ఓపెన్ జిమ్ నిర్మాణ పనులను కార్పొరేటర్ మాధవరం రోజాదేవి రంగారావుతో కలిసి సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శకంలో శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శంగా తీర్చిదిద్దుతానన్నారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా నూతన రోడ్లు నిర్మిస్తామని తెలిపారు. ప్రతి ఒక్కరూ అభివృద్ధి పనుల్లో భాగస్వాములవ్వాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గొట్టిముక్కల పెద్ద భాస్కర్‌రావు, ఎర్రబెల్లి సతీష్‌రావు, వివేకానందనగర్ కాలనీ అధ్యక్షులు వడ్డేపల్లి రాజేశ్వరరావు, ఏఎస్‌రాజు నగర్ అధ్యక్షులు నర్సింహారావు, కమల ప్రసన్న నగర్ అధ్యక్షులు శేఖర్, ఆల్విన్‌కాలనీ ఫేజ్1 అధ్యక్షులు వెంకటేశ్ గౌడ్, సొసైటీ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

కొత్త రేషన్ కార్డుల మంజూరు పత్రాలు

నేడు మేడ్చల్‌లో పంపిణీ చేయనున్న ఇన్‌చార్జ్ మంత్రి శ్రీధర్‌బాబు

సాక్షి,మేడ్చల్ జిల్లా: కొత్తగా మంజూరైన రేషన్ కార్డులు, మ్యూటేషన్ల (చేర్పులు, మార్పులు)కు సంబంధించిన లెటర్లు (మంజూరు పత్రాలు) సంబంధిత లబ్ధిదారులకు పంపిణీ చేసేందుకు జిల్లా పౌర సరఫరాలశాఖ చర్యలు తీసుకుంటోంది. మంగళవారం మేడ్చల్ పురపాలక సంఘం పరిధిలోని అత్వెల్లి, జీఎస్ఆర్ కన్వెన్షన్ హాల్‌లో కొత్త రేషన్ కార్డులు, మ్యూటేషన్లకు సంబంధించిన లెటర్లు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి శ్రీధర్‌బాబు అందజేయనున్నారు.

దరఖాస్తుల పరంపర...

కొత్త రేషన్ కార్డుల కోసం జిల్లావ్యాప్తంగా పెద్ద సంఖ్యలో దరఖాస్తులు అందుతూనే ఉన్నాయి. గత రెండు నెలల్లో వందల సంఖ్యలో దరఖాస్తులు రాగా.. వీటిల్లో 7,700 కొత్త రేషన్ కార్డులు మంజూరయ్యాయి. 20 వేల మంది సభ్యుల పేర్లను పాత కార్డుల్లో చేర్చారు. జిల్లాలో ఓ వైపు కార్డుల మంజూరు ప్రక్రియ కొనసాగుతుంటే... ఇంకోవైపు దరఖాస్తుల పరంపర కొనసాగుతోంది.